APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 25 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 291 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

2 లో..



కేరళను తాకిన రుతుపవనాలు

2 లో..

## కేంద్ర, రాష్ట్రాలు టీమ్ ఇండియాలా పనిచేయాలి

- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలా కలిసి పని చేస్తే ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదని చెప్పినట్లు నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు.ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్లమంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితి ఆయోగ్ సమావేశానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి.కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్‌కి

మిగతా 2వ పేజీలో..



## బిఆర్ఎస్‌లో రేవంత్ కోవర్టులు ఉండొచ్చు!

- మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది
- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- కవిత లేఖపై మిడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మిడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని,కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయట

మిగతా 2వ పేజీలో..






## ఎవరా దయ్యాలు.. ఏమిటా రహస్యం

- బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న చర్చ
- పార్టీలో సంచలనంగా మారిన కవిత వ్యాఖ్యలు

**హైదరాబాద్ :**
కేసీఆర్ దేవుడు. కానీ, ఆయన చుట్టూ కొన్ని దయ్యాలున్నాయి. వాళ్ల వల్ల చాలా నష్టం జరుగుతోందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బిఆర్ఎస్ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. కవిత తాను లేఖ రాసానని ఒప్పుకున్నారు. ఈ లేఖ బిఆర్ఎస్ అంతర్గత రాజకీయాలకే సంబంధించింది తప్ప

మిగతా 2వ పేజీలో..




## అందాల భామ అలక!

- నిర్వాహకులపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి అసంతృప్తి
- నిర్వాహకులు వేశ్యలా చూశారంటూ ఇంటర్వ్యూ

**హైదరాబాద్- నీలగిరివార్త :**
అందాల పోటీల నిర్వాహకులపై అసంతృప్తితో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి ఈ పోటీల నుంచి తప్పుకున్నట్లు తెలిసిం ది. ఆమె హైదరాబాద్‌ను వీడి ఇంగ్లండ్‌కు వెళ్లిపోయినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతోనే పోటీల నుంచి తప్పుకున్నట్లు నిర్వాహకులకు చెప్పినట్లు

మిగతా 2వ పేజీలో..

## వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- అందుకనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్‌గా, నెంబర్ వన్‌గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో పాకిస్థాన్‌ను ఓడించి, ఆ దేశాన్ని రెండుముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు.తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కులగణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు,ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ,గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయావర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల

మిగతా 2వ పేజీలో..



## తెలంగాణ రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం

- గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?
- బనకచర్లకు అనుమతితో తెలంగాణకు అన్యాయం
- దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఏపీని నిలదీయాలి
- బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు.ఎలాంటి అనుమతులేకుండా రూ. 80వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజె క్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికమని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరిపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న

మిగతా 2వ పేజీలో..

## మున్సిపల్ శాఖలో డీఫ్యాక్టో

### తానొచ్చేదాకా ఫైళ్లు ఆపాలని హుకుం!

- సింహభాగంపై పెత్తనం అంతా ఆయనదేనని చర్చ?
- హెచ్‌ఎండీఏలో ముఖ్యమైన ఫైళ్లపై కూడా ఆరా!
- రెండు మూడు రోజులకొకసారి కార్యాలయానికి?
- ప్లానింగ్ విభాగానికి వచ్చే అన్ని ఫైళ్లపై ఆరాలు?
- సచివాలయంలోనూ ఉన్నతాధికారుల వద్ద హవా!
- భారీ భూమార్పిడి వ్యవహారాలపైనే ప్రత్యేక నజర్?
- సంబంధిత వ్యక్తులతో తరచూ ఫోన్‌లో మంతనాలు?
- ముఖ్యమంత్రికి సన్నిహితుడని ఉద్యోగుల్లో చర్చలు?
- అసలా వ్యక్తి సీఎంకు తెలుసా.. లేదా సందేహాలు?
- హెచ్‌ఎండీఏలో ఉద్యోగ, అధికారుల్లో ఆందోళన?



**చెన్నూరి అన్వేషి - ప్రత్యేక ప్రతినిధి, నీలగిరివార్త :**
వేసవి కావడంతో ఆయన విదేశాలకు వెళ్లారో? దేశంలో మరో ప్రాంతానికి పయనమయ్యారో? తెలియదు. తాను వచ్చేంత వరకు ముఖ్యమైన ఫైళ్లను తాకరాదని, అప్పటి వరకు పెండింగ్‌లో పెట్టాలని ఉన్నతాధికారులకు హుకుం జారీ చేసి వెళ్లిపోయారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. దీంతో నాలుగైదు రోజుల నుంచి ముఖ్యమైన ఫైళ్లు ఎక్కడికక్కడే ఆగిపోయాయని ఉద్యోగులు అంతర్గతంగా చర్చించుకుంటున్న నేపథ్యం. నేను విదేశాలకు వెళ్తున్నాను, వచ్చే వరకు కీలకమైన ఫైళ్లపై ఏ విధమైన నిర్ణయాలు తీసుకోవద్దు. ఇటువంటి ఆదేశాలను ఇస్తేగిస్తే సంబంధిత శాఖల మంత్రి లేదా ఆ శాఖ కార్యదర్శి ఇస్తారు.కానీ మున్సిపల్ శాఖలో మాత్రం విచిత్ర వ్యవహారం సాగుతున్నదని తెలుస్తున్నది. ఈ శాఖతో ఎలాంటి సంబంధం లేకపోయినా ఓ వ్యక్తి డీఫ్యాక్టో ఉన్నతాధికారిలా అజమాయిషీ చెలాయిస్తున్నారని సమాచారం. ఈయన ఇటీవల విదేశాలకు వెళుతూ తాను తిరిగి వచ్చే వరకూ కీలక ఫైళ్లపై ఎలాంటి నిర్ణయాలూ తీసుకోవద్దని మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖకు హుకుం జారీ చేసి వెళ్లారనే చర్చ జరుగుతున్నది.

**హెచ్‌ఎండీఏలో ఉద్యోగ వర్గాలలో అధికారులలో కూడా ఆందోళన?**

ఆయన సోమవారం తిరిగి హైదరాబాద్ రానున్నారని తెలుస్తున్నది. ఒక ప్రైవేటు వ్యక్తి తాను వచ్చే వరకు ముఖ్యమైన ఫైళ్లపై నిర్ణయాలు నిలిపేయాలని చెప్తారంటూ ఆ వ్యక్తికి ఏస్థాయిలో పలుకుబడి ఉందో? ఊహించుకోవచ్చు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరుడు అని కొందరు అధికారులు చర్చించుకుంటున్నారు. మరికొందరు అసలు ఈయన ముఖ్యమంత్రికి తెలుసా? అనే అనుమానాలూ

మిగతా 2వ పేజీలో..



## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

**ఇద్దరు మావోయిస్టుల మృతి**

**రాంచీ :** జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు

మిగతా 2వ పేజీలో..



## ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదు

- ప్రపంచ దేశాలకు ఇదే సందేశం తెలియచేస్తాం
- భారత ప్రతినిధి బృందం నేత శశిథరూర్ పోస్ట్

2 లో..

## కరువు భత్యం, హెల్త్ స్కీం!

- త్వరలో ప్రభుత్వోద్యోగులకు తీపి కబురు
- ఇప్పటికే 5 డీఏలు పెండింగ్‌లో ఉన్న దుస్థితి
- జూన్ 2న ఏదైనా ప్రకటన లేకపోతే సమ్మె పక్కా!



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**
త్వరలో ప్రభుత్వోద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించబోతున్నదని సమాచారం. ఉద్యోగుల డిమాండ్లపై ఇప్పటికే అధికారుల కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొన్ని డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించినట్లు తెలుస్తోంది.


**ఒక కరువు భత్యం, ఆరోగ్య పథకం ప్రకటించే అవకాశాలు.**

పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలతోపాటు పెండింగ్ బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం ముందుకొచ్చినట్లు సమాచారం. ఒక కరువు భత్యం, ఆరోగ్య పథకం ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్థికపరమైన డిమాండ్లు కాకుండా మిగతా డిమాండ్లను వెంటనే నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధమైంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

మిగతా 2వ పేజీలో..

## మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

### పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసులు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
కరోనా వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి దిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. దిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలు పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం

మిగతా 2వ పేజీలో..

# కేరళను తాకిన రుతుపవనాలు

**రెండురోజుల్లో ఏపీలోకి ప్రవేశించే అవకాశం**

**తిరువనంతపురం :** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001ల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు ఐఎండీ పేర్కొంది.వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు.ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

**కాళేశ్వరం :** సరస్వతి పుష్కరాలకు గడవువు దగ్గర పడడంతో పుణ్యస్నానాల కోసం జనం పోటెత్తారు. దీంతో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని మద్దుపల్లి- కాళేశ్వరం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కాళేశ్వరానికి సమీపంలో 8 కి.మీ మేర వాహనాలు స్తంభించాయి. 4గంటలుగా ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాగునీరు సౌకర్యం లేక అవస్థలు పడ్డారు. ట్రాఫిక్‌లో స్తంభించడంతో కొంతమంది ప్రయాణికులు కాలినడకన పుష్కర ఘాట్లకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫక్‌ను కంట్రోల్ చేసారు. ఇరువైపులా వాహనాల రాకపోకలను క్రమబద్దీకరించారు. దీంతో మెల్లగా వాహనాలు ముందుకు సాగాయి. శని వారం కావడంతో భక్తుల రాక పెరిగింది. ఆదివారం కూడా ఇలాగే ఉంటుందని అంటున్నారు.

# మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

మొదటి పేజీ తరువాయి

ఉందని, దీంతోపాటు ఇమ్యూనిటీ తగ్గడం కూడా ఓ కారణంగా పేర్కొం ది. కొవిడ్ కొత్త వేరియంట్లు భారత్‌లో గుర్తించి నట్లు ఇండియన్ సార్స్ కోవ్-2 జీనోమిక్స్ కన్సా ర్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయటపడగా ఎల్ఎఫ్.7కు సంబంధించి 4కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోద య్యాయి. ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు 4 రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

# కరువు భత్యం, హెల్త్ స్కీం!

మొదటి పేజీ తరువాయి

జూన్ 2వ తేదీన ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించ నుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**5 డీఏలు పెండింగ్‌లో ఉన్న దుస్థితి.**

దేశంలో ఎక్కడా లేనట్టు 5 డీఏలు పెండింగ్ లోఉన్న విషయం తెలిసిందే! వాటిలో 2 డీఏలు ఇవ్వాలని ఉద్యోగులు పట్టుబడుతున్నా ఒక డీఏ విడుదలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఉద్యోగులు కోరుతున్న వాటిలో ఆరోగ్య పథకం ఒకటి. అది ప్రకటించడానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సూత్రప్రాయంగా చెబుతున్నారు. తీవ్ర ఆగ్రహంతో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను చల్లార్చేందుకు జూన్ 2వ తేదీన ప్రభుత్వం ఈ ప్రకటనలు విడుదల చేసే అవకాశం ఉంది.

**జూన్ 2న ఏదైనా ప్రకటన లేకపోతే సమ్మె పక్కా!**

సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, వేతనాల పెంపు, డీఏలు, పీఆర్సీ వంటి వాటి విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఆగ్రహంతో ఉన్న విషయం తెలిసిందే! ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గత నెలలో సమ్మెకు కూడా సిద్ధమయ్యారు. పలుమార్లు నిరసనకు దిగగా సమ్మెకు సిద్ధమైన సమయంలో రేవంత్ రెడ్డి దిగివచ్చి ఓ కమిటీని నియమించారు. అయితే ప్రభుత్వ ఉద్యోగ సమస్యల పరిష్కారానికి ఓ కమిటీ వేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. వార్తల ప్రకారం జూన్ 2వ తేదీన ఏదైనా ప్రకటన లేకపోతే మాత్రం ప్రభుత్వ ఉద్యోగులు ఈసారి సమ్మెకు కచ్చితంగా దిగనున్నారు. ప్రభుత్వంతో తాడేపేడో తేల్చుకునే అవకాశం లేకపోలేదు.

# వికసిత్ భారత్‌లో మాది కీలక భూమిక

మొదటి పేజీ తరువాయి

గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్ట మొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు.

# ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదు

**భారత ప్రతినిధి బృందం నేత శశిథరూర్ పోస్ట్**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదనే సందేశం ప్రపంచానికి ఇస్తాం అని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ తెలిపారు. ఇది మా బాధ్యత. వాస్తవానికి దూరంగా ఎలాంటి ప్రకటనలు చేయం అని ప్రకటించారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రపంచదేశాలకు బయల్దేరింది. ఈసందర్భంగా దేశం తరఫున గళం విప్పేందుకు వెళ్తున్నామంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. దీన్ని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. నేను గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, అమెరికాకు వెళ్లే అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహిస్తున్నానని అన్నారు. దేశం తరఫున గళం విప్పేందుకు వెళ్తున్నాం. ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకి తప్ప ద్వేషం, ఉగ్రవాదానికి చోటు- లేదని భారత్ విశ్వసిస్తోంది. ఇది ప్రపంచానికి తెలియచేడమే మా లక్ష్యం. జై హింద్' అని శశిథరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' రూపంలో ఉగ్రస్థావరాలపై ఉక్కుపాదం మోపాయి. పీఓకే, పాక్‌లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయి. తర్వాత పాక్ రెచ్చగొట్టే చర్యలను మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయి. ఈనేపథ్యంలోనే కేంద్రం ఈ దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. అందులోభాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-న్న విషయం తెలిసిందే. మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు-చేయగా.. వాటిలో మూడు బృందాలు ఇప్పటికే పలు దేశాలకు వెళ్లాయి. మిగిలిన నాలుగు బృందాలు విదేశాలకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈక్రమంలో విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆ నాలుగు బృందాలతో సమావేశమ య్యారు. అందులో శశిథరూర్ బృందంతో పాటు భాజపా సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్, ఎన్సీపీ(ఎస్పీ) నేత సుప్రియా సూలే, భాజపా నేత బై జయంత్ పాండా నేతృత్వం వహిస్తున్న బృందాలు ఉన్నాయి.

# ఆరు దశాబ్దాల ఉద్యమం ఆరు జిల్లాలకు పరిమితం

- నేపాల్ పశుపతినాథ్ నుండి తిరుపతి వరకు
- 2020 నుండి 2025 మే వరకు 850కి పైగా మావోయిస్టుల మృతి
- ఎన్కౌంటర్‌లలో కీలక పాత్ర పోషిస్తున్న డి.ఆర్.జి బలగాలు ఎవ్వరు?
- వయోభారంతో కేంద్ర కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**





తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సిద్ధిస్తుంది అని నేపాల్ పశుపతినాథ్ నుండి తిరుపతి వరకు రెడ్ కార్డియర్ లక్ష్యంగా సాగిన ఆరు దశాబ్దాల నక్సల్ పోరు బాట 2018 వరకు 290 జిల్లాలో విస్తరించింది. తీవ్రమైన సవాల నడుమ 2024 నాటికి 30 జిల్లాలుకు ప్రస్తుతం 2025 మే నాటికి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్, కంకేర్, నారాయణ పూర్, సుక్మా, ఝూర? ఓడ్ రాష్టంలో వెస్ట్ సింగ్ భూమ్, మహారాష్ట్రలో గడ్చిరోలీ సహా ఆరు జిల్లాలకు పరిమితం అయింది. 2020 నుండి 2025 నేటి వరకు నాలుగున్నర సంవత్సరాల్లో జరిగిన ఎన్కౌంటర్‌ల 850 పైగా మావోయిస్టులు మృతి చెందటం, 3500 మందికి పైగా లొంగుబాటులు, అరెస్ట్ కబడటం జరిగింది. భారత్ దేశం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన అంతర్గత భద్రతా సవాలును అనేక వేదికలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ అనిల్ చంద్ర షా స్పష్టంగా తెలియజేస్తూ ఉగ్రవాదం కంటే తీవ్రమైన సమస్య దేశంలో మరొకటి లేదని లొంగుబాటుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వాలు, పౌర హక్కులు, ప్రజా సంఘాలు, దేశంలో మరి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని రాజకీయ పార్టీలు గడిచిన రెండు నెలల వ్యవధిలో చర్చలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చూస్తే అర్థం చేసుకోవచ్చు సమస్య ఎంత సీరియస్ ఇష్యూగా ప్రభుత్వం భావిస్తుందో. ఆరు దశాబ్దాల ఉద్యమన్నీ అణిచివేసేందుకు దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం తీసుకొని కఠినమైన నిర్ణయం భాజపా ప్రభుత్వం తీసుకోవడంతో ఉద్యమం ఒక్కకరిని కోల్పోతూ కరడివిలో నాయకత్వం లేక కోనఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. 2010లో జరిగిన మందుపాతర దాడిలో 76మంది సిఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి, 2013 మహేంద్ర కర్మ, జై రామ్, విద్య రాన్ శుక్ల, వి.సి.శుక్ల సహా 28మంది మృతి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కాన్వాయ్‌పై దాడి ఘటనకు నేతృత్వం వహించిన మావోయిస్ట్ పార్టీ ప్రధానకార్యదర్శి నంబల కేశవ్ రావు మృతి ఆ ఉద్యమానికి తీరనినష్టంగా తెలుస్తోంది.

**ఎన్కౌంటర్‌లలో కీలక పాత్ర పోషిస్తున్న డి.ఆర్.జీ బలగాలు ఎవ్వరు ?**

సీ.ఆర్.పీ.ఎఫ్, స్టేట్ పోలీస్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, డి.ఆర్.జీ డిస్టిక్ రిజర్వ్ గార్డ్ బలగాలు అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి మావోయిస్టుల కదలికలను గుర్తిస్తున్నారు. లొంగిపోయిన మాజీ మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించి డి.ఆర్.జీ బలగాలుగా తయారు చేయడం మావోయిస్టుల అణువణువు తెలిసిన వ్యక్తులే తమ రాష్ట్రంలో నక్సలిజం నిర్మూలనకు శాంతి భద్రతలకు ముందుడగు వేస్తు అడుగు అడుగున పై చేయి సాధిస్తున్నారు అంటే అర్థం చేసుకోవచ్చు గిరిజన ఉద్యోగులు నక్సలిజన్నీ ఎంతగా ద్వేషిస్తున్నారో. మాజీ డీజీపీలు హెచ్.జీ. దొరా, విక్రమ్ సింగ్ వంటి వారు చెబుతున్న మాటల నేపథ్యంలో నాలుగు ఐదు దశాబ్దాల క్రితం ఉన్న ఫ్యూడల్ వ్యవస్థ ఇప్పుడు లేదని వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ బద్దంగా ప్రజలకు ఎంతో సేవ చేయవచ్చని లొంగుబాటు తప్ప మరే అవకాశం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం శాంతి భద్రతలకు, దేశ అభివృద్ధికి, విప్లవాత్మక మార్పులకు తీసుకున్న నిర్ణయం సహసోపెతమైన నిర్ణయం అని తెలిపారు.

**వయోభారంతో కేంద్ర కమిటీ సభ్యులు..**

కేశవ రావు మృతితో పార్టీ బాధ్యతలు స్వీకరించేందుకు వరసలో ఉన్న కేంద్ర కమిటీ సభ్యులు పెస్రా 63, మాడ్వి హిద్మ 51, వివేక్ చంద్ర యాదవ్ (60), కదిరి సత్యనారాయణ రెడ్డి (63), తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ (62), పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న (68), మోడెం బాలకృష్ణ (57), అరుణ్ భట్టాచార్జీ అలియాస్ కాంచన్ రెడ్డి (67), రాజిరెడ్డి రాజన్న (73), గణేష్ (60), పతిరామ్ మాంఝీ అలియాస్ అనల్ దా (57), ప్రమోద్ మిశ్రా (69) ఉండగా ముపాల లక్ష్మణ్ రావు గణపతి ఏడు పదుల వయసులో అనారోగ్యంతో ఫిలిఫ్రాన్ దేశంలో ఉన్నట్లు నిఘా సంస్థల సమాచారం.


# బిఆర్ఎస్‌లో రేవంత్ కోవర్టులు ఉండొచ్చు!

మొదటి పేజీ తరువాయి

పడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారున్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటుంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టినశని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు స్కామ్‌అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ ఢిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చి గట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్‌పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు.బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది టార్గెట్ అన్నారు.

# ఎవరా దయ్యాలు.. ఏమిటా రహస్యం

మొదటి పేజీ తరువాయి



మరోటి కాదు. తెలంగాణ రాజకీయాలతో దీనికి ఎలాంటి సంబంధంలేదు. బిఆర్ఎస్‌లో జరుగుతున్న నిరంకుశ విధానాలను ఎండగట్టే లక్ష్యంతో కవిత ఈ లేఖ రాసారని అర్థం అవుతోంది. ఇక దయ్యాలు అంటే ఎవరన్న చర్చ అప్పుడే మొదలయ్యింది. కుట్రలు చేస్తున్న ఆ దయ్యాలే.. తన తండ్రికి తాను రాసిన లేఖను లీక్ చేశాయని.. పార్టీలో తనపై అంతర్గతంగా కుట్రలు జరుగుతున్నాయని కవితఆరోపించారు. నిజంగానే కవిత అంటే పడని వారు ఎవరు. పార్టీని గుప్పిట పెట్టుకుని నడిపిస్తున్నది ఆమె సొంత అన్ననే. ఆమనే పెత్తనం చలాయిస్తున్నారు. తరవాత హరీష్ రావు ఉన్నారు. ఆ తరవాత ఒకరిద్దరు ఉన్నా..వారు పార్టీని ప్రభావితం చేసే స్థాయిలో లేరు. దయ్యాలంటే ఈ ఇద్దరేనా అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు కూడా ఇదే కరెక్ట్ అని వ్యాఖ్యానిస్తున్నారు. అన్న కెటిఆర్‌తో కవికు పొసగడం లేదని అంటున్నారు. అమెరికా నుంచి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత. ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. తాను తన కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరై తిరిగి వచ్చేసరికి.. లేఖ లీక్ అయ్యిందంటూ హంగామా జరుగుతోందని, ఆ లేఖ రెండు వారాల క్రితం కేసీఆర్‌కు తాను రాసిందేనని స్పష్టత ఇచ్చారు. గతంలో కూడా కేసీఆర్‌కు తన అభిప్రాయాలను ఇలా లేఖ ద్వారా చెప్పానని కూడా ఆమె పేర్కొన్నారు. ఆనటి లేఖ ఇప్పటి వరకు బహిర్గతంకాలేదు. ఇప్పుడే ఎందుకు బహిర్గతం అయ్యిందన్న వాదనా ఉంది. లేదా డవర్షన్ పాలిట్రిక్స్‌లో భాగామా అన్న చర్చ కూడా సాగుతోంది. ఇకపోతే వరంగల్ సభ తరువాత లేఖ ద్వారా తన అభిప్రాయాలను పార్టీ అధినేతకు వెల్లడించానని.. కేసీఆర్‌కు లేఖ రాయడంలో తనకు ఎలాంటి వ్యక్తిగతఎజెండా లేదని ఆమెస్పష్టం చేశారు. తండ్రితో చనువు ఉన్న కవిత వివరాలు నేరుగా చెప్పకుండా లేఖ రాయాల్సిన అసవర ఏముందన్నదే అసలు ప్రశ్న. ఇందులో ఏదో తిరకాసు లేకుంటే లేఖ రాయాల్సిన అవసరమేముంటుంది. పార్టీలో అన్ని స్థాయుల్లో ఉన్న వారూ అనుకునే విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలను మాత్రమే తాను లేఖలో రాశానని చెప్పారు. నేను కేసీఆర్‌కు లేఖలు రాయడం కొత్తేమీ కాదు. ఆయనకు తరచుగా సమాచారం (ఇస్తాను. నేను లేఖ ద్వారా వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో ప్రత్యేకత ఏమీ లేదని ఆమె తేల్చిచెప్పారు. కానీ, ఈసారి తాను రాసిన లేఖ బయటికి రావడం బాధాకరమన్నారు. తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషంగానీ ప్రేమగానీ లేవని ఆమె పేర్కొన్నారు. అయితే, తన తండ్రికి తాను అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే.. దాని వెనుక ఎవరున్నారనే విషయాన్ని పార్టీనాయకులు, తెలంగాణ ప్రజలు అందరూ ఆలోచించాలని.. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని కవిత అభిప్రాయ పడ్డారు. నిజానికి ఇది అంతర్గ విషయమైనప్పుడు చర్చ ఎందుకో అర్థ కాదు. కేసీఆర్ కుమార్తైనైన నేను రాసిన లేఖే బయటికి వచ్చిందంటే.. ఇక సామాన్యుల సంగతేంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ వ్యవహారాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనపై అంతర్గత కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయన్న విషయాన్ని తాను ఇటీవలే బహిరంగంగానే చెప్పానని గుర్తుచేశారు. మొత్తంగా ఇప్పుడు దయ్యాలెవరో కవితకే తెలుసు. పార్టీకి సంబంధించిన ముఖ్యంగా కుటుంబానికి సంబంధించిన విషయాలను రచ్చ చేసి ఏ రకమైన రాజకీయ లబ్ది ఆశిస్తున్నారన్నది తెలియాలి.

# మున్సిపల్ శాఖలో డీఫ్యాక్టో

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేస్తున్నారు. మునిసిపల్ శాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్న పరిస్థితి కొనసాగుతోంది.

**హెచ్ఎండీఏలో ముఖ్యమైన ఫైళ్లపై కూడా ఆరా!**

సచివాలయంలోని మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ (ఇటీవలే రెండు విభాగాలుగా చీల్చారు)తో పాటు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)లను ఆయనకు అప్పగించారని మునిసిపల్ శాఖ కోడై కూస్తున్నది.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచే ఆయన డీ ఫ్యాక్టో ఉన్నతాధికారిగాపెత్తనం చెలాయిస్తున్నారని నలుగురు ఉద్యోగులు కలిసిన చోట చర్చించుకుంటున్నారు. ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి ఆయన అమీర్‌పేట స్వర్ణ జయంతి కాంప్లెక్స్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయానికి వస్తారని ఉద్యోగుల చర్చల ద్వారా తెలుస్తున్నది. ఉన్నతాధికారి చాంబర్‌లో కూర్చుని ప్లానింగ్ విభాగానికి ఏ ఫైళ్లు వచ్చాయి? అందులో అనుమతుల కోసం వచ్చినవి ఎన్ని, భూ మార్పిడి కోసం ఎన్ని వచ్చాయి? అనే వివరాలు తెప్పించుకుంటారని సమాచారం. అందులో భారీ పరిమాణంలో ఉన్న ఫైళ్లను మాత్రమే ఎంపిక చేసి, వారికే నేరుగా ఫోన్ చేస్తారని తెలిసింది మీ ఫైలు పరిశీలనలో ఉంది, నేరుగా కలిస్తే మీ పని పూర్తవుతుంది అంటూ సలహాలు ఇస్తారని అంటున్నారు. సదరు వ్యక్తులు కలిస్తే సరి. లేదంటే వస్తే సరి లేదంటే ఇక ఆ ఫైలు అటకెక్కినట్టేనని చర్చించుకుంటున్న పరిస్థితి కొనసాగుతోంది.

**సచివాలయంలోనూ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల వద్ద హవా!**

సచివాలయంలో కూడా మున్సిపల్‌శాఖ ఉన్నతాధికారుల వద్ద హవా చెలాయిస్తున్నారని తెలుస్తున్నది. ఉన్నతాధికారుల చాంబర్లలోనే కూర్చుని ఫైళ్ల అనుమతులు, సిఫారసులపై చర్చించి, మౌఖిక ఆదేశాలు ఇస్తున్నారని సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి ఆయన పనులు చక్కబెడుతున్నారని ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు. వేసవి కాలం కావడంతో ఆయన విదేశాలకు వెళ్లారో? దేశంలో మరో ప్రాంతానికి పయనమయ్యారో? తెలియదు. తాను వచ్చేంత వరకు ముఖ్యమైన ఫైళ్లను తాకరాదని, అప్పటి వరకు పెండింగ్‌లో పెట్టాలని ఉన్నతాధికారులకు హుకుం జారీ చేసి వెళ్లిపోయారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. దీంతో నాలుగైదు రోజుల నుంచి ముఖ్యమైన ఫైళ్లు ఎక్కడికక్కడే ఆగిపోయాయని ఉద్యోగులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. సోమవారం (26వ తేదీ) తిరిగి హైదరాబాద్ వస్తున్నారని, అప్పటి వరకు వేచి ఉండాలని అధికారులు కూడా చెబుతుండడం గమనార్హం. ఒక ప్రైవేటు వ్యక్తి ఆధిపత్యం చెలాయిస్తున్నారని,ఈ విషయం ముఖ్యమంత్రికి తెలుసా? తెలియదా? అనే అనుమానాలుకూడా ఉన్నాయి. ఆయన దృష్టికి తీసుకు వెళ్తే ఏమవుతుందోనన్న? హెచ్ఎండీఏ అధికారులు ఆందోళన కూడా చెందుతున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్న సమాచారం.

# టీమిండియాలా పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి

సంబంధించి కీలక సమా వేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# అందాల భామ అలక!

మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. అయితే, పోటీల నుంచి తప్పుకున్న తర్వాత 'ది సన్' న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ పోటీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు తెలిసింది. పోటీ నిర్వాహకులు తనను ఓ వేశ్యగా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాదు తనతో కొందరు అగౌరవంగా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. వినోదం కోసం మమ్మల్ని వీధుల్లో తిప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని చెప్పుకొచ్చింది. అందుకే మనస్తాపంతో పోటీల నుంచి తప్పుకున్నట్లు తన గోడును వెల్లబోసుకుంది. సమాజంలో మార్పు తీసుకురావడానికి, యువతలో స్ఫూర్తి నింపేందుకు నేను అక్కడికి వెళ్లాను. అయితే, అక్కడ పరిస్థితులు వేరు. కొందరిని సంతృప్తి పరిచేందుకు కోతుల్లా ప్రదర్శన ఇచ్చేందుకు మేం అక్కడున్నాం. అలాంటి పరిస్థితుల్లో ఉండాల్సి వస్తుందని నేను కలలో కూడా ఊహించుకోలేదు. చాలా అగౌరవంగా అనిపించింది. మనల్ని అక్కడ ఎంత తక్కువగా చూస్తున్నారో అర్థమైంది' అని ది సన్‌తో మిల్లా తన ఆవేదనను చెప్పుకుంది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు ఈనెల 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలే పోటీ ఉండనున్నది. ఇప్పటికే జరిగిన పోటీల్లో ఖండాల వారీగా 24 మంది విజేతలను ఎంపిక చేశారు. అందులో ఇండియా నుంచి నందిని గుప్తా ఉన్న విషయం తెలిసిందే. ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ సుందరి ఎవరో తేలనున్నది.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

మృతి చెందారు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పుపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.

# తెలంగాణ రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం

మొదటి పేజీ తరువాయి

తీవ్ర అన్యాయమన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీ లు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభ మని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మిం చి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు.కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీ తో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు ఆదివారం 25-5-2025 07



# ఆరోగ్యమే మహాభాగ్యం సద్దన్నం తిందాం రండి!!

**పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల తయారీ**

**రోగ నిరోధకానికి చిరుధాన్యాలు**

**ప్రజా ఆరోగ్యం కోసం చిరు ప్రయత్నం**

**సత్ఫలితాలిస్తున్నాయన్న పట్టణ ప్రజలు**



దేవరకొండ నీలగిరి వార్త

నూనె పదార్థాలకు చెల్లు చిట్టి ఇస్తూ పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అలవాటు చేసుకోవాలంటూ చారిత్రక ఆధారాలతో నిరూపణ అయిన చిరుధాన్యాల వంటకాలను రుచి చూపిస్తున్నారు. చిలుకూరి జ్యోతి వెంకటేశ్వర్లు. రోగనిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు ఈ వంటకాలు జ్యూసులు ఎంతగానో దోహదపడుతున్నాయి. దేవరకొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విన్నూ తంగా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అనేకమైన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను మార్కెట్లోకి తీసుకొస్తున్నారు పట్టణానికి చెందిన చిలువేరు జ్యోతి వెంకటేశ్వర్లు. ఒకవైపు వైద్యులు ఆహార పదార్థాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయిల్ తో కూడిన ఆహార పదార్థాలను తగ్గించాలని సూచిస్తున్నప్పటికీ దైనందిన జీవితంలో ఆహారపు అలవాట్లలో మార్పులు చోటు చేసుకోకపోవడంతో అనారోగ్యాలకు ఫాలో అవుతుండడం జరుగుతుంది. ఇలాంటి సమయంలో దేవరకొండ లో పాత పద్ధతులను ఆహార అలవాట్లుగా పెంపొందించడం కోసం ముందడుగు వేశారు. చద్దన్నం తో పాటు కొర్రలతో రాగిసంకటి ,జొన్న సంకటి, ఊదలు, కొర్రలు, సామలు వేడివేడిగా తయారు చేసి అతి తక్కువ ధరలకే భోజన ప్రియులకు అందిస్తున్నారు. వీటితోపాటు రక్తశుద్ధి పెరగడం కోసం బీట్రూట్ ,క్యారెట్ జ్యూస్, రాగి జావా, బూడిద గుమ్మకాయ జ్యూస్, మంచి సత్ఫలితాలు ఇస్తున్నాయని అంటున్నారు. తాటి బెల్లం తో లడ్డూలు, నువ్వుల లడ్డులు, అవిస గింజలతో తయారు చేస్తూ పట్టణ భోజన ప్రియులను ఆకర్షిస్తున్నారు.

# యాదవ నగర్ పెద్దమ్మ గడ్డ మూలమలుపులను పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని యాదవ నగర్ పెట్రోల్ పంప్ మూలమలుపు, పెద్దమ్మ గడ్డ మూలమలుపు, భద్రకాళి దేవస్థానానికి సంబంధించిన పార్కింగ్ స్థలాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్ అండ్ బి, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో యాదవ్ నగర్ పెట్రోల్ బంక్ మూలమలుపు, పెద్దమ్మ గడ్డ మూలమలుపు ప్రాంతాలను సందర్శించి అధికారులను వారు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా భద్రకాళి దేవస్థాన ఆవరణలో వాహనాల పార్కింగ్ అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా కుడా పీవో అజిత్ రెడ్డి, హౌసింగ్ పీడీ రవీందర్, ఈఈ భీమ్ రావు, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ దేశాయిపేట లోని సికేఎం కళాశాలలో 315 లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై భూభారతి చట్టంపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు.

# సెక్రటేరియట్ హౌసింగ్ సొసైటీలో అరాచకం?

**ఇంటి జాగాల విలువలు పెరగడంతోడెత్ సర్టిఫికెట్‌తో మాయాజాలం!**

**ఒకే ప్లాట్ డబుల్ కేటాయింపు, దర్జాగా దందాలు?**

**బాధితుడు లోకాయుక్తకు వెళ్లడంతో మరో ప్లాట్?**

**ఆ ప్లాటు కూడా వేరే ఇద్దరికి కేటాయించిన హౌసింగ్ సొసైటీ?**

**బాధితుడి ఫిర్యాదుపై నార్సింగి పోలీసుల తాత్సారం?**

**సహకార శాఖ, మణికొండ మున్సిపాల్టీల నిర్లక్ష్య ధోరణి?**



చెన్నూరి అన్వేషి
(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

హైదరాబాద్‌లో ఇంటి జాగాల విలువలు అమాంతం పెరగడంతో, హౌసింగ్ సొసైటీల్లో జోరుగా దో నంబర్ దందాలు నడుస్తున్నాయి. తొలుత ఒకరికి కేటాయించడం, ఆ తరువాత మరొకరికి కేటాయిస్తూ ఎన్వోసీలు ఇవ్వడం పరిపాటిగా మారిందని అంటున్నారు. నెక్నాంపూర్ హౌసింగ్ సొసైటీలో కూడా ఇదే జరుగుతోందని సమాచారం.

ఆయన గతంలో ఏపీ సచివాలయంలో అధికారిగా పనిచేసేవారు. రిటైర్ అయి కూడా రెండు దశాబ్దాలు అవుతున్నది. వృద్ధాప్యంలో ఉన్న పెద్దాయన గుండెకు నాలుగు స్టెంట్లు వేశారు. ఒక కిడ్నీ తొలగించారు. వయస్సు పైబడిన ఈ రిటైర్డ్ అధికారికి నెక్నాంపూర్ ఏపీ సెక్రటేరియట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ సెక్రటేరియట్ హిల్స్‌లో ఇంటి ప్లాట్ కేటాయించినట్లు కేటాయించారు. ఇదే ప్లాట్‌ను నకిలీ డెత్ సర్టిఫికెట్‌తో మరో ఇద్దరికి కేటాయించి ముప్పు తిప్పలు పెడుతున్నారు సొసైటీ పెద్దలు. నేను చని పోలేదు, బతికే ఉన్నాను అంటూ నెత్తీనోరూ కొట్టుకుంటున్నా సొసైటీ కార్యవర్గం ఏమాత్రం ఖాతర్ చేయడం లేదు. తన పేరుతో ఉన్న డెత్ సర్టిఫికెట్‌ను ఆధారం చేసుకుని ఇద్దరు ఉద్యోగులకు అక్రమంగా కేటాయించారని, అక్రమ నిర్మాణాలు నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నార్సింగ్ పోలీసు స్టేషన్‌లో ఆయన మార్చి నెలలో ఫిర్యాదు చేశారు.

ఈ గోల్‌మాల్ దందా ఉన్నాయి. మణికొండ మునిసిపాలిటీ పరిధి నెక్నాంపూర్‌లోని సర్వే నంబర్ 31లో ఏపీ సెక్రటేరియట్ మ్యుచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్.. సెక్రటేరియట్ హిల్స్ పేరుతో భారీ లే అవుట్ వేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి కేటాయించగా, ఈ లేవుట్‌లో సుమారు 800 వరకు ఇళ్ల స్థలాలు ఉన్నాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత ఇక్కడ ప్లాట్ల కేటాయింపు, మార్పిడి దందా అప్రతిహతంగా జరుగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ ప్లాట్ ఎవరికి కేటాయించారు? ఎవరు ఇల్లు నిర్మిస్తున్నారు? అసలు అనుమతి ఇస్తున్నది ఎవరు? అనేది తెలియకుండా తతంగం సాగిపోతున్నదని అంటున్నారు. మొత్తం ప్లాట్లలో అసలైన సభ్యులు యాభై శాతానికి మించి లేరని తెలుస్తున్నది. సుప్రీంకోర్టులో కేసు నడుస్తుండటంతో ఇక్కడ సభ్యులు కాని వారు స్థలం కొనుగోలు చేసినట్లయితే అనుమతులు ఇవ్వడం లేదు. సభ్యుల నుంచి కొనుగోలుచేసినవారు అనుమతులు లేకుండానిర్మాణాలుచేపడుతున్నట్లు తెలుస్తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో ఇష్టాను సారంగా దందాలు నిర్వహించారనే ఆరోపణలుఉన్నాయి.కాంగ్రెస్ సర్కార్ వచ్చినా ఇప్పటికీ ఏమాత్రం భయం లేకుండా అక్ర మాలు కొనసాగుతున్నాయనిఉద్యోగులుఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

**ఇచ్చిన హామీ మేరకు మంజూరు పట్టాలు ఇస్తున్నాము**

**కోనరావుపేట మండల అభివృద్ధికి కృషి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం**

**మంజూరు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కోనరావుపేట మండలంలో 561 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన విప్,కలెక్టర్..**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం కోనరావుపేటలో రెండో విడత క్రింద 561 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు విప్,జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం,ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. కోనరావుపేట మండలంలోని బ్రిడ్జిలు త్వరితగతిన పూర్తి చేయిస్తామని తెలిపారు. మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ కోనరావుపేట మండలంలో 561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల,గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు,స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

**ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయండి..**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు.

ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. హౌనిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ ప్రభాకర్,పిడి హౌసింగ్ శంకర్ సంబంధిత అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 28 మందికి జైలు శిక్ష

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 28 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత వారం రోజుల్లో ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 387 కేసులు నమోదు కాగా, ఇందులో 28 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, 4లక్షల 7%శీ%వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 144 కేసులు నమోదు కాగా ఇందులో 14 మందికి జైలు శిక్ష పడగా, 2లక్ష 20వేల రూపాయల్లో వాహనదారులు కోర్టు లో జరిమానా చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ 122 కేసులో 11మంది కి జైలు శిక్ష, 1లక్ష 15వేల, ఏడువందల రూపాయల జరిమానా,




హన్మకొండ పరిధిలో మొత్తం 121 కేసులు నమోదు కాగా ఇందులో ముగ్గురికి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో మొత్తం 1లక్ష 34వేల తొమ్మిది వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్నైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## నిజాయితీ కనబరిచిన బస్టాండ్ కంట్రోలర్ ను అభినందించిన ఎస్సై



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:

ఎల్కతుర్తి మండలంలోని బస్టాండ్‌లో మోత్కుపల్లి గ్రామానికి చెందిన గొర్ల స్వరూప భర్త కుమారస్వామి మాజీ సర్పంచ్ బస్సు ఎక్కే హడావుడిలో ఫోను బస్టాండ్ లో మర్చిపోవడం జరిగింది అట్టి సెల్ ఫోన్ ను ఎల్కతుర్తి బస్టాండ్ కంట్రోలర్ మంద వెంకటేశ్వర్లు తీసుకొని భద్రపరిచి ఎల్కతుర్తి ఎస్సై కి అప్పగించగా సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి సమాచారం ఇవ్వగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్ బాధితుడికి సెల్ ఫోన్ అప్పగించడం జరిగింది అనంతరం నిజాయితీ కనబరచిన ఎల్కతుర్తి బస్టాండ్ కంట్రోలర్ మంద వెంకటేశ్వర్లను ఎస్సై ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం




నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవింగ్ పై మే నెల 18 వ తేది నుండి ఈరోజు 24 వ తేదీ వరకు వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ను సూర్యాపేట జిల్లా పోలీసులు నిర్వహించారని చెప్పారు. సూర్యాపేట పట్టణం నందు స్పెషల్ డ్రైవ్ లో 64 వాహనాలు పట్టుబడినాయని తెలిపారు. వాహనాలు నడుపుతూ పట్టుబడిన పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించామని చెప్పారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమానులపై, తల్లిదండ్రులపై చర్యలు తప్పవని,గరిష్టంగా రూ.25,000/- జరిమానా, జైలు శిక్ష. 25 సం.రాల వయస్సు వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్డు భద్రత, మోటారు వాహన నియమ నిభందనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సైలు సాయిరాం, ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇండస్థలం ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలి

**పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇండస్థలం ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నాడు దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో జరిగిన దేవరకొండ పట్టణ 14వ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో అర్హుల లిస్టులో పేరు ఉన్నప్పటికీ సొంత స్థలం లేకపోవడంతో అనర్హులుగా మారుతున్న నిరుపేదలు వారికి ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని అన్నారు.
ఈ మహాసభ వలమల్ల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది.ఈ మాసభలో మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, మాజీ ఎంపీపీ పల్లా సులోచన,పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములుతదితరులు పాల్గొన్నారు.

## డిండి మండలంలో ఎల్ ఎఫ్ ఏ ఎస్ జి టి ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ పూర్తి



డిండి దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలంలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ స్థాయి ఎల్ ఎఫ్ ఏ , ఎస్జీటీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో పూర్తయిందని డిండి ఎంఈఓ గోప్య నాయక్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి డిండి తహసిల్దార్ ఆంజనేయులు, ఆర్ పి ఆర్ పి ప్రిన్సిపాల్ శిరీష , హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా అకాడమీలో ఉపాధ్యాయులను మరింత నిష్ణాతులుగా తయారు చేయడం కోసం ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సైతం అనేక విషయాలపై తెలుసుకునేటువంటి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కే . లక్ష్మయ్య, ఏ .మధు, కమురుద్దీన్, సందీప్, హీనా, రవి, రజిత, అమరేందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ టిపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



ఎల్కతుర్తి మండలంలో సర్కిల్ సెంటర్ వద్ద టిపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుక జరుపుకున్నారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి అనంతరం ఎల్కతుర్తి బస్టాండ్‌లో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మంద సుమన్ గౌడ్ మాజీ యూత్ మండల అధ్యక్షుడు అంబాల స్వామి బచ్చు బాపురావు బావుపేట వల్బాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని రవీందర్ కట్కూరి గౌతమ్ తంగళ్ళపల్లి కొమురయ్య పూర్ణచందర్ రమేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ప్రవేశ పరిక్ష ఫలితాలలో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంకు

నీలగిరి వార్త, సూర్యాపేట:-




పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సిటి టాలెంట్ స్కూల్ విద్యార్ధిని జి.శ్రీజ రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంకు సాధించిందని స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ మురళిలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. శ్రీజ ఎంపిసి మరియు ఎం బైపిసిలో 120 మార్కులకుగాను 120 మార్కులు సాధిం చిందని తెలిపారు. బి. ప్రణవి రాష్ట్ర స్థాయిలో ఎంపిసిలో 9వ ర్యాంకు, ఎంబైపిసిలో 32 వ ర్యాంకు సాధించిం దన్నారు. సాయి సృజన ఎంపిసిలో 17వ ర్యాంకు, ఎంబైపిసిలో 9 వ ర్యాంకు సాధించిందని, ప్రజ్ఞారెడ్డి ఎంపిసిలో 19వ ర్యాంకు, ఎంబైపిసిలో 20 వ ర్యాంకు సాధిం చిందని అన్నారు. న్యూ విజన్ స్కూల్ విద్యార్థి యస్మిన్ ఎంపిసిలో 34 వ ర్యాంకు, ఎంబైపిసిలో 46 వ ర్యాంకు సాధించాడని తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు 100లోపు తొమ్మిది ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు, విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూ విజన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి, సిటీ ఎలైట్ హైస్కూల్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ తరఫున గవర్నమెంట్ హాస్పిటల్ సూపరడెంట్ శ్రీనివాస్ సమరత్‌కు ఘన సన్మానం

నీలగిరి వార్త/ మే 24/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



మిర్యాలగూడ పట్టణంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ చైతన్య లు, తుంటి మార్పిడి సర్జరీలు, మోకాలు చిప్పల మార్పిడిలు, 40 ఆపరేషన్ సక్సెస్ చేసిన సందర్భంలో, హాస్పిటల్ సూపర్నెంట్ గౌరారపు సమరత్ కి బీసీ జేఏసీ తరుపున సన్మానం చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్,సురేష్, బాబు సుదర్శన్ పాల్గొన్నారు, ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా, మన మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఆపరేషన్ జరుగుతున్నాయి కావున పేద ప్రజలందరూ ప్రజలందరూ వినియోగించుకోవాలని సూపర్డెంట్ కోరారు, ఎక్కడో హైదరాబాదు కార్పొరేట్ హాస్పిటల్లో జరిగే ఆపరేషన్లు మన మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ సమరత్ ఆధ్వర్యంలో విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సూపర్డెంట్ ని బీసీ జేఏసీ తరపున సన్మానించడం జరిగింది, అలాగే సర్జరీలు విజయవంతం చేస్తున్నందుకు పలువురు పేషెంట్లు కూడా ఆసక్తి చూపుతున్నారు, ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యము సకాలంలో అందుతుందని, రోగుల సంఖ్య కూడా పెరిగిందని తెలియజేశారు, బీసీ నాయకులు మురళి యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వాసుపత్రిలో 30 మంది ప్రభుత్వ డాక్టర్లు. ఉన్నారు కావున వారి సేవలను వినియోగించుకోవాలి అని తెలియజేశారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్య నేరం

**- ప్రోత్సహించిన సహకరించిన చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవు.**

**- స్కానింగ్ సెంటర్స్, హాస్పటల్‌లపై నిఘా ఉంచాం.**

**- పోలీస్ స్పెషల్ టీమ్స్ పని చేస్తున్నాయి.**

**- తల్లిదండ్రులు అపోహలు వీడాలి.**

**- నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాతృత్వం అనేది ఒక వరం, ఆడ మగ అనేది తేడా లేకుండా ఆడ శిశువు మనుగడకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆడ మగ అనేది తేడా లేదు, తల్లిదండ్రులు అపోహలు వీడాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ స్త్రీ గర్భంలో ఉన్నది ఆడ లేదా మగ శిశువు అనేది తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఆడ శిశువు భ్రూణ హత్యలకు పాల్పడం అత్యంత నేరమని, ఇలాంటి వాటికి పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తూ ప్రాణ రక్షకులుగా ఉండాల్సిన ఆర్ ఎంపిలు లు వారి బాధ్యత మరవద్దని, లింగ నిర్ధారణ కు ప్రోత్సహించవద్దని, ఆడ శిశు భ్రూణ హత్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీసు శాఖ ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసి నిఘా పెంచామని, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, హాస్పిటల్ వైద్యులు ఇలాంటివి చేయవద్దని కోరారు. ఇలాంటి పరీక్షలు నిర్వహించిన, ప్రోత్సహించిన, సహకరించిన అలాంటి వారి అందరిపై చర్యలు తప్పవని, ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టం మరియు నూతన చట్టాల ప్రకారం అత్యంత కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. 10 సంవత్సరాల పైబడి కఠిన జైలు శిక్ష, జరిమానా ఉంటుందని అన్నారు. ఇలాంటి వాటిపై స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.


## అంతర్గాం ఎస్సైని సన్మానించిన పొట్యాల తాజా మాజీ సర్పంచ్




నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మే 24:

రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్, సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్‌ల వారిగా టాప్ 10 ఎంపికలో పెద్దపల్లి జోన్ అంతర్గాం పోలీస్ స్టేషన్ మూడవ స్థానం సాధించడం జరిగింది.ఈ అవార్డు ను డిజిపి జితేందర్ చేతుల మీదుగా అంతర్గాం ఎస్ఐ వెంకట్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పొట్యాల తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజా వెంకటేష్ అంతర్గాం ఎస్సై బి. వెంకట్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కైలాస్ శ్రీనివాస్ రావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

పుట్టిన రోజు శుభాకాంక్షలు శాసన మండలి సభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ కు తెలియజేసిన కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు. ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ అటు ఎమ్మెల్సీగా ఇటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా అందర్నీ కలుపుకొని పోయి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడుతున్నాడని. మహేష్ కుమార్ విజన్ ఉన్న నాయకుడు అని తెలియజేయడం జరిగింది.

## వైట్ టీ షర్ట్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మి



దేవరకొండ నీలగిరి వార్త

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రాలు నిర్వ హించిన మూడు రోజుల వైట్ టీ షర్ట్ శిక్షణ కార్యక్రమంలో డిండి మండలం ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మి పాల్గొని పాల్గొనడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షుడు ఉదయ భాను చీబ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి సార థ్యంలో భవిష్యత్తు లో యువజన కాంగ్రెస్ పాత్ర రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడం కోసం అనేక అంశాలపై చర్చించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సం దర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసి కలవడం జరిగిందని యువజన కాంగ్రెస్ దేవరకొండ ప్రాంతంలో యువజన కాంగ్రెస్ వివరాలను తెలుసుకున్నారని తెలిపారు.

## రక్తదానానికి యువత ముందుకు రావాలి

**మెగా రక్తదాన శిబిరం అభినందనీయం**

**అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య**

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మే 26,సోమవారం రోజున కామారెడ్డి రక్తదాతల సమూహం,లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ కామారెడ్డిలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య వారి కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ చైతన్య మాట్లాడుతూ మాట్లాడుతూ రక్తదానానికి యువత ముందుకు రావాలని రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు,తెలంగాణ వ్యాప్తంగా 10 వేల మంది తలసేమియా చిన్నారులు ఉండడం చాలా బాధాకరం అని,వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.
రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రశంస పత్రాన్ని,స్టీల్ వాటర్ బాటిల్‌ను ఆదిత్య హాస్పిటల్ వారి సహకారంతో అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు 9492874006 నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు చిలువేరు మారుతి, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.



# వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగ యాత్ర






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగ యాత్రకు నియోజకవర్గం స్థాయిలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కాంటెస్ట్ పర్సన్ చెన్నమనేని వికాస్ బాబు వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ రేగుల మల్లికార్జున్ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ పట్టణ కార్యవర్గ సభ్యులు రూరల్ అర్బన్ అధ్యక్షులు చందుర్తి అధ్యక్షులు మరియు పట్టణ కమిటీ సభ్యులు హిందూ సంఘాల నాయకులు పట్టణ పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని ఆపరేషన్ సిందూరు మద్దతుగా మరియు భారత సైన్యానికి మద్దతుగా నరేంద్ర మోడీ కి బాసటగా నిలిచే విధంగా యాత్ర కొనసాగడం జరిగింది అని తెలిపారు.

# కుటుంబ సమేతంగా సరస్వతి పుష్కరాలలో పూజలు నిర్వహించిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శనివారం కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని గోదావరి ప్రాణహిత నదుల అంతర్వాహిని సరస్వతి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవి మహా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. సరస్వతీ నదీ తల్లిని ప్రార్థించి, సమాజ శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం, దేశాభివృద్ధికోసంమనస్పూర్తిగాప్రార్థనలు చేశారు. అలాగే కాళేశ్వర ముక్తీశ్వర స్వామి కటాక్షం ప్రతి కుటుంబంపై ప్రసరించాలని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా వారు "సరస్వతీ పుష్కరాలలో పాల్గొనడం ఒక పుణ్యసంధర్భం. నదిలో స్నానం చేయడం ద్వారా ప్రత్యేక పుణ్య ఫలం లభిస్తుందని నమ్ముతారని, ఇది భౌతిక, ఆధ్యాత్మిక శుద్ధిని తీసుకొస్తుందని తెలిపారు. అలాగే శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరి గింది, అనంతరం వేదపండితులు మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# 15వ డివిజన్‌లో జనరల్ నిధుల కింద 99.80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా పరిధి 15వ డివిజన్ లో జనరల్ నిధులు రూ. 99.80 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ఏక శిలా జంక్షన్ అభివృద్ధి పనులు మరియు రూ. 98 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి పనుల తో పాటు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 80 లక్షల అంచనా వ్యయం తో అంబేద్కర్ విగ్రహం నుండి రెడ్డి పాలెం క్రాస్ రోడ్ వరకు చేపట్టనున్న ఇరువైపుల . స్ట్రాం వాటర్ డ్రైన్ల అంతర్గత డ్రైన్ ల నిర్మాణానికి స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈ కార్యక్రమం లో కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే కార్పొరేటర్ ఆకుల మనోహర్ ఇంజనీరింగ్ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కను దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి

కాజీపేట నీలగిరి వార్త.



కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు ఖమ్మం జిల్లా ఫ్యామిలీ జడ్జ్ అర్చనకుమారి దేవాలయానికి కుటుంబ సమేతంగా విచ్చేశారు వీరిని దేవాలయం మర్యాదలతో స్వాగతం పలికి దేవాలయంలో కొలువై ఉన్న 29 దేవతమూర్తులను దర్శింప చేసి ప్రధాన దేవాలయం వద్ద శ్వేతార్క అర్చన పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అనంతరం స్వామివారి శేష వస్త్రం చిత్రపటం అందించడం జరిగింది అనంతరం జడ్జి మాట్లాడుతూ ఈ దేవాలయానికి రావడం చాలా అదృష్టాయకమని ఎప్పటినుంచో రావాలి అనుకుంటున్నాము కానీ ఈరోజు మాకు స్వామి వారి అనుగ్రహం దర్శనం కలిగిందని చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు మరియు కాజీపేట స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ ముత్యాలమ్మ అమ్మవార్ల ఉత్సవాలు





గట్టుప్పల్ నీలగిరి వార్తా ప్రతినిధి మే 24

గట్టుప్పల్ మండలంలోని శేరిగూడెం గ్రామంలో పెద్దమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం వేద పండితులు బ్రహ్మశ్రీ మాడ పాపయ్యశర్మ ఆధ్వర్యంలో పండితులు పాల పవన్ శర్మ, సంతోష్ శర్మ, లక్ష్మీనారాయణ శర్మ, సుందర్ శర్మ ల మంత్రోచ్చారణతో గణపతి పూజ, స్వస్తివాచనము, మండపారాధన, నవగ్రహ పూజలతో పాటు అమ్మవార్లకు పంచామృత అభిషేక పూజలు దుర్గ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రాలను ఆలయ చైర్మన్ గొడ్డేటి సైదులు ధనలక్ష్మి దంపతులు సమర్పించారు.

ప్రజలు సుభిక్షంగా ఉండేలా.. పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను ప్రార్థిస్తూ భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కలను తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అశోక్, కమిటీ సభ్యులు పెద్దలు మాజీ సర్పంచ్ పంకెర్ల పద్మ నరసింహ, పంకెర్ల నారయ్య, పంకెర్ల చంద్రయ్య, గొడ్డేటి సురేష్, ముత్యాల లింగయ్య, పంకెర్ల రమేష్, పంకెర్ల గోవిందరాజు, పంకర్ల వెంకటేష్, మద్ది లింగయ్య, గుడ్డేటి శీను, పంకెర్ల ఐలయ్య,, పంకర్ల శ్రీశైలం, పంకెర్ల యాదగిరి, శివరాజు, శీను, జక్కలి రవీందర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భిక్షాటన చేస్తున్న మహిళలకు కౌన్సెలింగ్

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

కాకతీయ యూనివర్సిటీ సమీప ట్రాఫిక్ కూడలి వద్ద చిన్న పిల్లలతో కలిసి భిక్షాటన చేస్తున్న మహిళలను గుర్తించి శనివారం రోజున చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచినట్లు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పీ వెంకన్న తెలిపారు. సంబంధిత వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. హనుమకొండ జిల్లా గోపాల్పూర్ ప్రాంతానికి చెందిన నలుగురు మహిళలు, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహిళ మొత్తం ఐదుగురు కలిసి సం వత్సరంలోపు ఉన్న వాళ్ళ పిల్లలతో ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర భిక్షాటన చేస్తున్న క్రమంలో అదే దారిలో వెళ్తున్న యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ వెంకన్న, యూనిట్ పోలీస్ బృందం గమనించి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి కౌన్సెలింగ్ నిర్వహించి, పిల్లలతో కలిసి భిక్షాటన చేయవద్దని పిల్లలను సాకలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వానికి అప్పగించాలని అన్నారు. కాగా ఇకనుండి ఇలాంటి భిక్షాటన చేయబోమని కష్టపడి పని చేసి పిల్లలను పోషించుకుంటామని సంబంధిత మహిళలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ ప్రాంతాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్



హెల్ప్ లైన్ 1098, పోలీస్ వారు అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచించారు.

ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పి సుధాకర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, పీ హైమావతి, ఏఎస్ఐ భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, బాల రక్షా భవన్ సోషల్ వర్కర్ జి సునిత, ఓఆర్డబ్ల్యూ ఎం సుజాత దేవి, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ కె రజిత, సూపర్వైజర్లు కె ప్రభ, ఎం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఏకత్వం శాంతి సామరస్య స్థాపనకై కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు

## వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మల గీతాంబ


వరంగల్ సిటీ నీలగిరి వార్త.

సమాజంలోని వివిధ రకాల వ్యక్తులు మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా శాంతిపూర్వకంగా పరిష్కరించినట్లయితే సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతాయని వీటి కోసం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయుక్తమని వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మలా గీతాంబా అన్నారు. శనివారం వరంగల్లులో మూడు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను న్యాయమూర్తి ప్రారంభించారు. ఎల్.బి. నగర్ లో ముస్లిం కమ్యూనిటీ సెంటర్, బాపూజీ భవన్ లో ఆల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పాపయ్యపేట చమన్ లో వాసవి మీడియేషన్ సెంటర్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వహక అధ్యక్షులు జస్టిస్ సుజోయ్ పాల్ గారి ఆదేశాల మేరకు ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సెంటర్లలో మధ్యవర్తులుగా వ్యవహరించే పెద్దమనుషులకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇదివరకే మూడు రోజుల శిక్షణ ఇచ్చినట్లు ఆమె ప్రకటించారు. ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల్లో ఎవరైనా తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని అట్టివారికి ఉచితంగా సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తారని అన్నారు. ఏదైనా సమస్యలు పోలీస్ స్టేషన్ లేదా న్యాయ



స్థానాలకు వెళ్లినట్లయితే ఇరుపక్షాల మధ్య కక్షలు కార్పణ్యాలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉంటుందని అందుకే ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తారని, అందువల్ల ఇరుపక్షాల మధ్య స్నేహబంధం బలపడుతుందన్నారు. పోలీస్ స్టేషన్లకు మరియు రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే తగాదాలను ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లకు పంపించడం ద్వారా రాజీమార్గంలో పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ విధంగా మధ్యవర్తిత్వ కేంద్రాలలో పరిష్కరించబడిన వివాదాలకు లోక్ అదాలత్ ద్వారా తీర్పులను జారీ చేస్తారని, ఇవి అంతిమమైన అప్పీలు రహితమైన తీర్పులని ఆమె తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. సాయికుమార్ ఆయా కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారుల కొరడా



**అకస్మాత్తుగా పెద్ద మండవ ఇసుక ర్యాంప్ తనిఖీ చేసిన తహశీల్దార్.**

**ఇసుక అక్రమార్కుల గుండెల్లో పరుగులు.**

**న్యూ టర్న్ తీసుకున్న 20కి పైగా ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లు.**

**20 కి పైగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను వెనక్కి పంపించి ర్యాంప్ లో డంప్ చేయించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్.**

**కూపన్లు లేకుండా వస్తున్న ఇసుక ట్రాక్టర్లకి గ్రామ పంచాయితీ సిబ్బంది గేట్లు తాళం ఎలా**



**తీస్తున్నారని ఆగ్రహం.**

ముదిగొండ నీలగిరి వార్త మే 24.

ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ ఆదాయం కోల్పోయే విధంగా మండలంలో ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్, రెవిన్యూ శాఖ మండలంలో సమన్వయంగా పని చేస్తున్నాయని ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ పేర్కొన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, రెవిన్యూ సిబ్బంది అబ్బాస్,కర్ణ తదితరులు ఉన్నారు.

# విలాసాగర్‌లో మహిళలు భూతల్లి శాంతించాలని బుదేవర పూజలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఐదవ నెల 5వ తారీఖు రోజున సాయంత్రం 6 గంటలకు భూకంపం వచ్చిన సందర్భంలో ఎవరికి ఏ రకమైన నష్టం జరగనందున మళ్ళీ ఇటువంటి భూకంపం జరగవద్దు అని కోరుకుంటూ మహిళలందరు బుధవరతల్లికి భూతల్లి శాంతించాలని గోదావరి చేయడం జరిగింది పోచమ్మ గుడి దగ్గరికి వెళ్లి చేయడం జరిగింది పూజలు నిర్వహించడం జరిగింది అని తెలుపరు ఈ కార్యక్రమం లో వజ్రమ్మ సుంకపాక పుష్ప అంగన్వాడి టీచర్ సుంకపాక లక్ష్మి సుంకపాక రేణుక రామంచ విజయలక్ష్మి కొంకటి పద్మ దొబ్బలత బొడ్డు భాగ్య తదితర మహిళలు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

# రాజన్న సేవలో సినీ హీరో



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని చంటిగాడు మూవీ హీరో బాలఆదిత్య యాక్టర్ కౌశిక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకుని సేవలో తరించారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాజన్న సేవలో కరీంనగర్ ఏసిపి




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామివారిని శనివారం కరీంనగర్ ఏసిపి వెంకటస్వామిగారు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గతంలో వేములవాడ టౌన్ సీఐగా పని చేశారు ప్రస్తుతం కరీంనగర్ ఏసీపీ గా చేస్తున్నారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు గుమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు





వరంగల్ సిటీ నీలగిరి వార్త.

కొండా దంపతుల నాయకత్వంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి ఆ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఈ సందర్భంగా గోపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ కొండా దంపతులు ఆదేశం మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వాడవాడలా కేక్ కటింగ్ కార్యక్రమం హాస్పిటల్స్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం మహా అన్నదాన కార్యక్రమం మహేష్ గౌడ్ పేరు మీద దేవాలయాల్లో పూజా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కొండా దంపతుల నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి నట్లు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ కొత్తపెల్లి శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్ కత్తెరసాల వేణుగోపాల్ కురిమిళ్ళ సంపత్ మబ్బు ప్రవీణ్ చిట్టి మల్ల రమేష్ కాసం పున్నం కార్పొరేటర్లు కావేటి కవిత ముష్కమల అరుణ సుధాకర్ భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ భోగి సువర్ణ సురేష్ మాజీ కార్పొరేటర్లు ఎండి యాకుబ్ పాషా, బాసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కెడల జనార్ధన్, కత్తెరసాల శ్రీధర్ షేర్ల కిషోర్ సందెల లాజర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



పరకాల నీలగిరి వార్త.

శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణ కార్యక్రమం నందు మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కొరకు 20.05.2025 నుండి 24.05.2025 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను వారి పాఠశాలలో అమలుపరిచి విద్యార్థులు అభ్యసన స్థాయిలను పెంచాలని కోరారు. జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్య ను విద్యార్థులకు అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ స్థాయి వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరైనదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు అదే విధంగా గ్రామాల్లో ఉన్న వివో సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. %ఖీూచీ% పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పెంచాలన్నారు. బడి పాట కార్యక్రమం నందు పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయుచున్న పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కలిగించాలని, పాఠశాలలో అమలు చేయుచున్న ఎండిఎం, యూనిఫార్మ్, ఉచిత నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాల పంపిణీ గురించి వివరించాలన్నారు.

## ఎంసిపిఐ(యు)గా ఐక్యత కోరుతుంటే ఎంసిపిఐగా మహాసభలు జరపటం ఐక్యతకు విఘాతం

**ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరుతో కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.**

**ఎంసిపిఐ(యు) వరంగల్ ఉమ్మడి జిల్లా విస్తృత సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఐక్యతకు కృషి చేస్తుంటే స్వార్ధ ప్రయోజనాల కోసం ఎంసిపిఐ పేరుతో మహాసభ నిర్వహించడం సరైంది కాదని తక్షణమే అలాంటి పద్ధతులు మానుకోకపోతే ఉపేక్షించేది లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈరోజు వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మార్క్సిస్టు మహానాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ నిర్మించిన ఎంసిపి, ఎంసిపిఐ ఎంసిపిఐ(యు) పార్టీలను పార్టీ కార్యక్రమానికి క్రమశిక్షణకు కట్టుబడి నిర్మాణాయుతంగా నిలబడిన వారసులకు మాత్రమే ఉచ్చరించి ఉపయోగించుకునే అర్హత ఉంటుందని ఈ క్రమంలో కమ్యూనిస్టుల ఐక్యత రిత్యా ఎంసిపిఐ నుండి ఎంసిపిఐ(యు)గా అవతరించి దేశవ్యాప్తంగా పనిచేస్తున్నదని ఇతర కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత కోసం శక్తికి మించి కృషి చేస్తున్నానని ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్రమశిక్షణకు లోబడకుండా వెలివేయబడి గత దశాబ్ద కాలంలో తమ ఇష్టానుసారంగా పనిచేస్తూ పాలక పార్టీలకు లొంగిపోతూ ఇప్పుడు మళ్లీ కొత్తగా మోర్తాల చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పార్టీ ప్రథమ మహాసభలంటూ ప్రజలను గందరగోళపరుస్తూ ఓంకార్ ఎన్నో ఆశలు ఆశయాలతో ఆకాంక్షలతో నిర్మించిన పార్టీని వారి ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ నుండి విడిపోయిన వ్యక్తులు అందరిని ఐక్యం చేసే దిశలో ప్రత్యేక కృషి జరుగుతున్న సందర్భంలో ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా వరంగల్ లో చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పేరుతో మహాసభలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టుల ఐక్యత ఓంకార్ ఆశయాలపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఎంసిపిఐ పేరుతో జరిపే మహాసభలను రద్దు చేసుకొని కలసి రావాలని కోరారు. లేక పోతే ఓంకార్ ప్రస్తావన లేకుండా ఫోటో వాడకుండా ఓంకార్ గారు నిర్మించిన ఎంసిపిఐ పేరు తీసివేయాలని అలా జరగని పక్షంలో తగిన విధమైన కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. మార్క్సిస్టు పద్ధతులకు, ఓంకార్ కలలు కన్నా రాజ్యస్థాపనకు నిర్మాణాయుత పోరాటాలకు పార్టీ కార్యక్ర మానికి కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎంసిపిఐ(యు) తగిన విధమైన గుర్తింపు గౌరవాన్ని ఇస్తుందని ఆదిశలో కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ముందు ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కంచ వెంకన్న నీల రవీందర్ కన్నం వెంకన్న నర్ర ప్రతాప్ కుసుంబ బాబూరావు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి సుంచు జగదీశ్వర్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ రాజా సాహెబ్ ఐతం నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య కలకోట్ల యాదగిరి మంద భద్రయ్య నలివెల రవి తదితరులతోపాటు వివిధ జిల్లాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 %దీచీూ% అమలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో రేపు జరిగే యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మ రేపు 25వ తేది ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీపరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించ రాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మునివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని.

## విజయ డైరీ నూతన ఉత్పత్తులైన పాలు




**- పాల పదార్థాలను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విజయ డెయిరీ యొక్క ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలను అందించడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ లోని విజయ డైరీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్రంలోని పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ డైరీ పాలు - పాల పదార్థాల నూతన ఉత్పత్తుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విజయ డైరీ నూతన పాల పదార్థాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ సహకార రంగంలో కూడా మెరుగైన సేవలు అందించేందుకు కేంద్రంతో అనుసంధానం చేసే రీతిలో తాను చొరవ తీసుకుంటున్నట్లు ఎంపీ వివరించారు. వరంగల్ లో విజయ డైరీ కొత్త ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రైతే రాజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే లోటు బడ్జెట్ అధిగమించి అన్ని సమస్యలను తీరుస్తుంది అని వెల్లడించారు. ప్రస్తుతం విజయ డైరీ నూతన ఉత్పత్తులు సామాన్య ప్రజలు వినియోగించుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెలవప్మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, జనరల్ మేనేజర్ మల్లయ్య, మధుసూదన్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ శిక్షణ తరగతులు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఆపద మిత్ర డిడాస్టర్ మేనేజ్మెంట్ శిక్షణా కార్యక్రమం హనుమయండ కలెక్టర్ ఆధ్వర్యంలో తేదీ 25/05/2025 నుండి 13/06/2035 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణా కార్యక్రమంనకు మినిమమ్ 7 %ష్ట్ర ఎశ్రీఖం౦% ఉత్తీర్ణులై 18 సం||లు వయస్సు పైబడిన వారు 40 సం|| లోపు వయస్సు వారు ఈ శిక్షణా కార్యక్రమంనకు అర్హులు, అదేవిధంగా హనుమకొండ జిల్లా వాస్తవ్యులు అయి ఉండాలి. ఆధార్ కార్డు ప్రమాణం . శిక్షణా కార్యక్రమంనకు వచ్చే వారికి రవాణా భత్యం, భోజన సౌకర్యం తోపాటు అకామిడేషన్ సదుపాయం కలదు. హనుమకొండ యందు కలవారికి మడికొండలో గల దుర్గాభాయ్ దేశ్ముఖ ప్రాంగణం నందు పరకాల లోని వారికి పరకాల యందు శిక్షణా తరగతులు నిర్వహించబడును. ఈ కార్యక్రమం డీఎఫ్ఓ %ూ%. నాగరాజు హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించబడును . సమాచారం ఇవ్వవానికి 87126993014 అగ్ని మాపక కేంద్రం హనునుకొండ, 8712699306 పరకాల అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## శ్రీ సరస్వతి పుష్కరాల్లో లక్షలాది మంది పుణ్య స్నానాలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భూపాల పల్లి శ్రీ కాళేశ్వర ముకస్తేశ్వర త్రివేణి సంగమ శ్రీ సరస్వతీ నధీ పుష్కరాల్లో చివరి రెండు రోజులు ఉన్న క్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు మహిళలు నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు, భక్తుల తాకిడి మధ్య ఉదయము నుండి మ్మధ్యహ్నా సమయానికి ట్రాఫిక్ జామ్ 8 కిలోమీటర్లు మేర ట్రాపిక్ అంతరాయం కలిగింది, వి ఐ పి మంత్రులు, ఎమ్మెల్యే లు అన్ని డిపార్ట్మెంట్ వారు సందర్శి%శీ%చ్చు కున్నారు, సాయంత్రం దీప హారతి అర్చకులు చేశారు, దక్షిణ కాశి గా పేరొందిన శ్రీ కాళేశ్వర ముక్తిస్వర స్వామి దర్శనం కనీసం 4 గంటలు పట్టింది, భక్తులు సాయం వేల వికాస తరంగిణి బాధ్యులు రంగనాథ్, వెంశెట్టి శ్రీనివాస్, రామాదేవి, రూపావతి విశ్వ శాంతి కై అందరికి శుభములు కలగాలని దీప హారతి చేసి పూనీతులయ్యారు.

## తాండూరులో ఉప్పొంగిన తిరంగా యాత్ర

**- కదం తొక్కిన నేతలు, సంఘాలు, యువత**

**భారత మాజీ సైనికులకు సత్కారం**




తాండూరు/ మే 24 :

పాకిస్తాన్ పై భారత సైనిక దళాలు అపరేషన్ సిందూరు ద్వారా సాధించిన నేపథ్యంలో తాండూరులో నిర్వహించిన తిరంగా యాత్ర ఉపొంగింది. నేతలు, సంఘాలు, యూవత అడుగడుగునా దేశభక్తి చాటుకుంది. శనివారం బీజేపీ, కాంగ్రెస్, తిరంగా అభియాన్ కమిటి, పలు సంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ర్యాలీ కొనసాగింది. తిరంగా యాత్రలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ బీజేపీ నాయకులు, కాంగ్రెస్, ఇతర పార్టీల నేతలు, సంఘాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం పట్టణంలోని ఇందిరా చౌరస్తా వద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మానవ హారం చేపట్టారు. చౌరస్తాలో భారత మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ తో పోరాడిన భారత సైనికులకు మద్దతు తెలిపారు. భారత సైనిక దళాలకు మనోధైర్యం నింపడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో మన సైనికులు తమ శక్తి ఏపాటితో రుచిచూపించారని. మరోసారి భారత దేశంపై ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిన విధంగా దేశ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ లు స్వప్న పరిమళ్, కోట్రిక విజయలక్ష్మీ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా నాయకులు కృష్ణ ముదిరాజ్, మనోహర్ రావు, గాజుల శాంతు కుమార్, బంటారం భద్రేశ్వర్, రజనీకాంత్, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నర్సిరలు, బంటు మల్లప్ప, విద్యావేత్తలు సిద్ధ లింగయ్య స్వామి, పర్యాద రామకృష్ణ, సంఘాల నాయకులు, యువకులు, దేశభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ప్రణాళిక తయారు చేయండి

**జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎన్ డి డి బి వారి సహకారం తో సమగ్ర ప్రణాళిక డి పి ఆర్ సిద్ధం చేయాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా, సెర్ప్ అధికారులతో పాల డైరీ మార్కెటింగ్, రాజీవ్ యువ వికాసం పురోగతి పై అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పరకాల నియోజక వర్గ పరిధి లోని దామెర, వంచనగిరి లలో డైరీ ఏర్పాటు చేస్తున్న తరుణం లో మెప్మా విభాగం నుండి సర్వే చేయడం జరిగిందని, సెర్ఫ్ వారు డైరీ ఏర్పాటు చేస్తే మెప్మా నుండి ఎస్ హెచ్ జీ సభ్యులు మార్కెటింగ్ చేయాల్సి ఉంటుందని, దీనికిగాను నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు, డి ఆర్ డి ఏ వారి సహకారంతో సమగ్ర ప్రణాళిక డి పి ఆర్ సిద్ధం చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాస పథక పురోగతి సమీక్షించి వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో హన్మకొండ డిఆర్డిఓ మెనూ శ్రీను, ఉప కమిషనర్ రాజేశ్వర్, మెప్మా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన



హయత్ నగర్ నీలగిరి వార్త ( మే 24) :

డివిజన్‌లోని పద్మావతి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తనకు సమాచారం అందించాలన్నారు. వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని వారు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అమర్నాథ్ గౌడ్ , చంద్రశేఖర్, యాదగిరి రెడ్డి, శ్రీరామ కృష్ణ , భాస్కర్, శ్రీనివాస్ రావు, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా టిపిసిసి అధ్యక్షులు గుమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

కొండా దంపతుల నాయకత్వంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి ఆ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఈ సందర్భంగా గోపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ కొండా దంపతులు ఆదేశం మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వాడవాడలా కేక్ కటింగ్ కార్యక్రమం హాస్పిటల్స్‌లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం మహా అన్నదాన కార్యక్రమం మహేష్ గౌడ్ పేరు మీద దేవాలయాల్లో పూజా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కొండా దంపతుల నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ కొత్తపెల్లి శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్ కత్తెరసాల వేణుగోపాల్ కురిమిళ్ళ సంపత్ మబ్బు ప్రవీణ్ చిట్టి మల్ల రమేష్ కాసం పున్నం కార్పొరేటర్లు కావేటి కవిత ముష్కమల అరుణ సుధాకర్ భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ భోగి సువర్ణ సురేష్ మాజీ కార్పొరేటర్లు ఎండి యాకుబ్ పాషా, బాసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కెడల జనార్ధన్, కత్తెరసాల శ్రీధర్ షేర్ల కిషోర్ సందెల లాజర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.